14 నుంచి మల్లన్న బ్రహ్మోత్సవాలు

కవాడిగూడ, జనవరి 11: సంక్రాంతి సందర్భంగా భోలక్‌పూర్‌లోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి(మల్లన్న) ఆలయంలో ఈ నెల 14 నుంచి 16 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్టీ అంజిరెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ ఊర్మిళ తెలిపారు. ఈ మేరకు గురువారం దేవాలయంలో బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆలయ కమిటీ సభ్యులతో కలిసి వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మధుసూదనాచారి, ఆలయ కమిటీ సభ్యులు బి. రామకృష్ణ, ఎం. సురేశ్ కుమార్, ఎ. రామానంద రెడ్డి, ఎం. యాదగిరి, వైపీ రాజు, సతీశ్ రెడ్డి, లింగం, రవీందర్ రెడ్డి, సత్యనారాయ ణ, సూర్యప్రకాశ్ ముదిరాజ్, నందు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ముషీరాబాద్, జనవరి 11: ఆజామాబాద్ డివిజన్ 11కేవీ బర్కత్‌పుర, మూన్‌కేఫ్, శంకర్‌మఠ్, నల్లకుంట ఫీడర్‌ల పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శుక్రవారం (నేడు) విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆజామాబాద్ డివిజన్ ఏడీ ఈ ఎం.విజయభాస్కర్ ఇక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పలుచోట్ల కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారులు వెల్లడించారు.

దశలవారీగా సమస్యలు పరిష్కారం

■ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, జనవరి 11: ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. గురువారం ఓల్డ్ నల్లకుంటలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నల్లకుంట వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే వెంకటేశ్‌ను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డివిజన్‌లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని, కాలనీల్లో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. అసోసియేషన్ ప్రతినిధులు శేఖర్ రెడ్డి, నర్సింహచారి, గోపి, చంద్రకాంత్, రోహిత్‌రెడ్డి, ఆకాశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెట్టుకొమ్మల తొలగింపు

నల్లకుంట డివిజన్ తిలక్‌నగర్ ఎమ్మార్సీబీ పక్క గల్లీలో గురువారం చెట్టు కూలింది. ఈ విషయాన్ని స్థానికులు ఎమ్మెల్యే వెంకటేశ్ దృష్టి కితెచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే డీఆర్ఎఫ్ సిబ్బందికి సమాచారం అందించి కూలిన చెట్టు కొమ్మలను తొలగింపచేశారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పిస్తున్న నల్లకుంట వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

ఫ్రీ లీగల్ ఎయిడ్ అడ్వైస్ సెంటర్ ప్రారంభం

ఎగ్జిబిషన్ మైదానంలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లీగల్ ఎయిడ్ అండ్ అడ్వైజ్ సెంటర్‌ను గురువారం హైకోర్టు న్యాయమూర్తి తెలంగాణ న్యాయ సవల అథారిటీ కార్యనిర్వాహక చైర్మన్ జస్టిస్ పి. సామ్‌కోశి ప్రారంభించారు. ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ లీగల్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ అథారిటీ మెంబర్స్ సెక్రటరీ ఎస్.గోవిర్ధన్ రెడ్డి, తెలంగాణ లీగల్ సర్వీసెస్ అథారిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి.కలార్చన, ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యులు వినయ్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. – అబిడ్స్, జనవరి 11

ముమ్మరంగా ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్

ముషీరాబాద్, జనవరి 11: జీహెచ్ఎంసీ సర్కిల్-15, ముషీరాబాద్ నియోజకవర్గంలో ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ ముమ్మరంగా సాగుతుంది. దరఖాస్తుల వివరాల నమోదుకు మరో ఆరు రోజుల గడువు ఉండటంతో అధికార యంత్రాంగం సర్వశక్తులొడ్డుతుంది. సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య పర్యవేక్షణలో సర్కిల్-15 పరిధిలోని అధికారులు, సిబ్బంది ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. మొత్తం 280 మంది కంప్యూటర్ ఆపరేటర్‌లు మూడు షిఫ్ట్‌ల్లో దరఖాస్తుల ఆన్‌లైన్ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. అబిడ్స్‌లోని సర్కిల్ కార్యాలయం లో 180 మంది, దోమలగూడ ఏవీ కాలేజీలో 100 మంది దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను చేపడుతున్నారు.

ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలకు 59,907 దరఖాస్తులు, రేషన్ కార్డులు, ఇతర పథకాల కోసం 16,767 దరఖాస్తులు మొత్తం కలిసి 76,674 మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తుల్లో ఆరు గ్యారంటీలు, ఇతర పథకాలకు సంబంధించిన దరఖాస్తులను వేరువేరు చేసిన అధికారులు సర్కిల్ పరిధిలో పని చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు, ఇతర సిబ్బంది సహాయంతో ఆన్‌లైన్ చేస్తున్నారు. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, రెండు గంటల నుంచి రాత్రి పది గంటలు, రాత్రి 10 గంటల నుంచి తెల్లవారుజామున 6 గంటల వరకు మూడు షిఫ్టులతో ప్రజా పాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ఎంట్రీ ప్రక్రియ చేపడుతున్నారు.

దరఖాస్తుల వివరాల నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న డీఎంసీ తిప్పర్తి యాదయ్య

పారదర్శకంగా.. ఆన్‌లైన్

ఎక్కడా పొరపాట్లకు తావులేకుండా ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ కొనసాగుతుంది. మూడు షిఫ్టులతో అధికారయంత్రం ఆరు గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్నారు. ఈ నెల 17వ తేదీ సాయంత్రం లోగా దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తాం. సమన్వయంతో సిబ్బంది, అధికారులు పని చేస్తున్నారు.

– తిప్పర్తి యాదయ్య, సర్కిల్-15 డిప్యూటీ కమిషనర్

తెలంగాణ ఉద్యోగులను వెనక్కి తీసుకురావాలి

ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న తెలంగాణకు చెందిన ఉద్యోగులను తక్షణమే వెనక్కి తీసుకురావాలని టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ అన్నారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ స్పెషల్ సీఎస్ కె రామ క్రిష్ణారావును ఆయన సంఘం అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకట్, నగర శాఖ అధ్యక్షుడు కట్కూరి శ్రీకాంత్, కార్యదర్శి పి హరి క్రిష్ణలతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. – సుల్తాన్‌బజార్, జనవరి 11

విద్యకు మించిన ఆయుధం లేదు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

విద్యకు మించిన ఆయుధం మరొకటి లేదని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్ ప్రాంగణంలోని తెలుగు లలిత కళాతోరణం వేదికపై గురువారం సాయంత్రం అక్షర వాగ్దేవి ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవం వెదిక్ విస్టా శీర్షికతో ఘనంగా జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ వనజతో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు. – తెలుగు యూనివర్సిటీ, జనవరి 11

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే దేశం ప్రగతి పథంలో పయనిస్తుందని హిందూ శ్మశానవాటిక ప్రభందక సమితి చైర్మన్ ఎస్.గోపాల్‌రావు అన్నారు. ఉచిత కుట్టుశిక్షణ కేంద్రం ప్రారంభించి రెండేండ్లు పూర్తైన సందర్భంగా గోపాల్‌రావు ఆధ్వర్యంలో ఉచిత కుట్టుశిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లను గురువారం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కుట్టుశిక్షణ కేంద్రం ఇన్‌స్ట్రక్టర్ లలిత, వీరస్వామి, సాయిగిరిధర్, బి.కృష్ణా గౌడ్, నందకిశోర్‌యాదవ్ పాల్గొన్నారు. – కాచిగూడ, జనవరి 11

బీజేపీకి విక్రమ్‌గౌడ్ రాజీనామా ..

మూల విక్రమ్‌గౌడ్

అబిడ్స్, జనవరి 11: బీజేపీ నాయకుడు, మాజీ మంత్రి ముఖేశ్‌గౌడ్ తనయుడు మూల విక్రమ్‌గౌడ్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు గురువారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి తన రాజీనామా లేఖను అందజేశారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న విక్రమ్‌గౌడ్ గత జీహెచ్ఎంసీ ఎన్నికలకు ముందు బీజేపీలో చేరి గోషామహల్ నియోజకవర్గం అసెంబ్లీ టికెట్‌ను ఆశించిన విషయం విదితమే. ఇదిలా ఉండగా ఆయనకు అసెంబ్లీ టికెట్ దక్కక పోగా పార్టీలో ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదని, కొంత కాలంగా అలిగి ఉన్న విక్రమ్‌గౌడ్ బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది.

దొంగిలించిన రూ.14లక్షలు పట్టివేత

మెహిదీపట్నం జనవరి 11: ఇంట్లో చొరబడి రూ.14 లక్షలు దొంగిలించిన దొంగను హుమాయూన్‌నగర్ పోలీసులు గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు మెహిదీపట్నంలోని పశ్చిమ, దక్షిణ మండలం డీసీపీ కార్యాయంలో దక్షిణ మండలం డీసీపీ చైతన్య, అదనపు డీసీపీ అశ్వక్, ఆసిఫ్‌నగర్ ఏసీపీ రాజావెంకట్‌రెడ్డిలతో కలిసి వివరాలను వెల్లడించారు. మాసాబ్ ట్యాంక్ ఇందిరానగర్‌లో ఉండే డాక్టర్ షబ్బీర్ అహ్మద్ సంగారెడ్డి ప్రభుత్వ దావాఖానలో డాక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈయన వద్ద ఇషాక్ అనే యువకుడు కొద్ది కాలం పనిచేసి మానేశాడు. జనవరి 3న డాక్టర్ తన ఇంట్లో దాచిన రూ.14 లక్షలు చోరీ అయ్యాయని ఫిర్యాదు చేశాడు. విచారణ చేపట్టి ఇన్‌స్పెక్టర్ సైదేశ్వర్, అదనపు ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ సీ.సీ పుటేజీల ఆధారంగా గురువారం సంతోషిన గర్‌లో ఇషాక్‌ను పట్టుకొని విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. అతని నుంచి రూ. 14 లక్షలను స్వాధీనం చేసుకొని, రిమాండ్‌కు తరలించామని పోలీసులు వెల్లడించారు.

గుడిమల్కాపూర్ దుకాణదారులకు న్యాయం చేస్తాం

మెహిదీపట్నం, గుడిమల్కాపూర్ పి. ఇంద్రారెడ్డి పూలమార్కెట్, కూరగాయల మార్కెట్‌ల్లో అధికారులు తొలగించిన దుకాణదారులకు న్యాయం చేస్తామని నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు. గురువారం గుడిమల్కాపూర్ మార్కెట్ కార్యాలయంలో మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. దుకాణదారులకు న్యాయం చేస్తానని, అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. – మెహిదీపట్నం జనవరి 11

అంబేద్కర్ కళాశాలలో సంక్రాంతి సంబురాలు

బాగ్‌లింగంపల్లి లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కళాశాలలో గురువారం సంక్రాంతి సం బురాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు సంప్రదాయ దుస్తులు ధరించి భోగి మంటలు వేశారు. ఈ సందర్భంగా సాంస్కృతిక, ముగ్గుల పోటీలు నిర్వహించగా, కళాశాల కార్యదర్శి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. – చిక్కడపల్లి, జనవరి11

అయోధ్య రామయ్య పాదుకా పూజ

అయోధ్యలోని శ్రీరాముని పాదుకలతో పాటు అక్షింతలకు గురువారం బాగ్‌అంబర్‌పేట డీడీ కాలనీ శ్రీఅహోబిలమఠంలో పూజలు నిర్వహించి, రథంలో ఊరేగించారు. బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు ఎన్.గౌతంరావు, అసోసియేషన్ అధ్యక్షుడు కొండా లక్ష్మీకాంత్‌రెడ్డి, పి.గోవర్ధన్‌రెడ్డి, ఇంద్రారెడ్డి, కృష్ణంరాజు, శేషగిరిరావు, ఊర్మిళ, రమేశ్‌రెడ్డి, ఆర్.రాంరెడ్డి, ప్రీతీరెడ్డి, దేవిరెడ్డి పాల్గొన్నారు. – అంబర్‌పేట, జనవరి 11

కలెక్టర్‌తో ఎమ్మెల్యే భేటీ

నియోజకవర్గంలోని గోల్కొండ, టోలిచౌకి, నానల్‌నగర్, లంగర్‌హౌస్ డివిజన్‌లలో సమస్యలను పరిష్కరించడానికి అధికారులు చర్యలు చేపట్టాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ గురువారం హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్‌ను కోరారు. ఈ మేరకు కలెక్టర్‌ను ఎమ్మెల్యే కలిసి పలు అంశాలపై చర్చించారు. స్పందించిన కలెక్టర్ తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

– మెహిదీపట్నం జనవరి 11

టీజేసీపీడీఏ నూతన అధ్యక్షుడిగా లక్ష్యయ్య

చిక్కడపల్లి, జనవరి11: జూనియర్ కాలేజెస్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్(టీజేసీపీడీఏ) నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా బి.లక్ష్యయ్య, ఎం.పర్వాతలు గౌడ్ ఏకగ్రీవంగ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా లక్ష్యయ్య మాట్లాడుతూ.. హై స్కూల్‌లో పనిచేస్తున్న ఫిజికల్ డైరెక్టర్లకు ప్రమోషన్ ద్వారా జూనియర్ కాలేజీల్లో పీడీలుగా అవకాశం కల్పించాలన్నారు.

అల్పాహారం పంపిణీ

అబిడ్స్, జనవరి 11: అమాస్యను పురస్కరించుకొని సుల్తాన్‌బజార్ ప్రసూతి దవాఖాన వద్ద భజరంగ్ సేనా ఆధ్వర్యంలో రోగులకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఆర్ లక్ష్మణరావు, రజని, మనోజ్, కాజల్, సునీల్ అగర్వాల్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

చిక్కడపల్లి, జనవరి11: తెలుగు రాజ్యం కల్చరల్ ఫౌండేషన్ తెలుగు సాహిత్యంలో ఓ సంచలనమని పలువురు వక్తలు అన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గోపరాజు ఆధ్వర్యంలో గురువారం సెంట్రల్ లైబ్రరీలో నూతనసంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.పద్మజ ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్‌తో పాటు రచయిత బాలగంగాధరయ్య రచించిన 'బాను తేజం'పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమలో రఘు,టి. కనకాచారి, అరుణ, శ్రీనివాసరావు, వెంకట రమణ, సురేశ్ పాల్గొన్నారు.

జర్నలిస్టు నర్సింగ్‌రావు సేవలు మరువలేనివి

కవాడిగూడ, జనవరి 11: ఎర్రం నర్సింగ్ రావు చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తోపాటు పలువురు వక్తలు కొనియాడారు. గురువారం రాంనగర్‌లోని రాజ్ ఫంక్షన్ హాల్‌లో ఇటీవల మరణించిన సీనియర్ జర్నలిస్టు ఎర్రం నర్సింగ్‌రావు సంతాప సభ ముషీరాబాద్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగింది. బీఆర్ఎస్ నాయకుడు ముఠా జైసింహ, జర్నలిస్టు సంఘం రాష్ట్ర నాయకుడు సోమయ్య హాజరై నర్సింగ్‌రావు, తదితరులు హాజరై చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్సింగ్‌రావు కుటుంబాన్ని ఆదుకునేందుకు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ రూ. 2 లక్షలు, ఎమ్మెల్యే ముఠా గోపాల్ రూ. 50 వేలు, మాజీ కార్పొరేటర్ వి. శ్రీనివాస్‌రెడ్డి రూ. 25 వేలు, గోవర్ధన్ రూ. 35 వేలు, నైషదం సత్యనారాయణ మూర్తి రూ.10 వేలు, నాగవాణి రూ. 10వేలు, ముషీరాబాద్ జర్నలిస్టు యూనియన్ తరుపున రూ.20 వేలు మొత్తం రూ. 3.75 లక్షలను అందజేస్తామని ప్రకటించారు.

సీనియర్ జర్నలిస్టు ఎర్రం నర్సింగ్ రావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, ముఠా గోపాల్, వివిధ పార్టీల నాయకులు, జర్నలిస్టులు

తెలంగాణ సంస్కృతికి కల్చరల్ ఫెస్ట్‌లు దోహదం

● సినీ డైరెక్టర్ శేఖర్ కమ్ముల

సుల్తాన్‌బజార్, జనవరి 11: తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకునేందుకు కల్చరల్ ఫెస్ట్‌లు దోహదం చేస్తాయని 'హ్యాపీడేస్' సినీ ఫేం డైరెక్టర్ శేఖర్ కమ్మల అన్నారు. గురువారం నిజాం కళాశాల లిటరరీ కల్చరల్ క్లబ్, క్లస్టర్ కాలేజెస్ సంయుక్తాధ్వర్యంలో నిర్వహించిన కాలేజెస్ సంక్రాంతి క్లస్టర్ కల్చరల్ ఫెస్ట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి కళాశాల ప్రిన్సిపాల్ భీమా భూక్యా, వైస్ ప్రిన్సిపాల్ జి. ఉపేందర్ రెడ్డి, లిటరరీ కల్చరల్ క్లబ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ మాధవి, క్లస్టర్ కాలేజెస్ కో-ఆర్డినేటర్ రాధికతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విజేతలకు సర్టిఫికెట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులతోపాటు, భోధన, భోధనేతర సిబ్బందితో పాటు లయోలా, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం, బేగంపేట్ డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి కల్చరల్ ఫెస్ట్‌ను ప్రారంభిస్తున్న ప్రముఖ సినీ డైరెక్టర్ శేఖర్ కమ్ముల

సమస్యలపై వినతి

కార్వాన్, జనవరి 11: కార్వాన్‌లోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసిని గురువారం దారుస్సలాంలో ఎంఐఎం వర్కర్ బాలాజీ, పవన్‌సింగ్ లోధ్ కలిసి వినతి పత్రం సమర్పించారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

కాచిగూడ,జనవరి 11: పట్టాలు దాటుతుండగా గుంతకల్ రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి తెలిపిన ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి (35)గురువారం ఫలక్‌నుమా-బుద్వేల్ రైల్వేస్టేషన్‌ల మధ్య పట్టాలు దాటుతుండగా వచ్చిన కాచిగూడ-గుంతకల్ రైలు ఢీకొనడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుని ఒంటిపై స్కైబ్లూ రంగు టీషర్ట్, ఎరుపు గీతల లుంగీ ధరించి, ఎత్తు 5.6 ఉన్నట్లు తెలిపారు. 8143807592లో సంప్రదించాలి.

దోపిడీ దొంగల అరెస్ట్

చార్మినార్, జనవరి 11: జంట పోలీస్ కమిషనరేట్లలో దోపీడీలకు పాల్పడుతున్న ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నట్లు బహదూర్‌పుర ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్, డీఐ శ్రీశైలం తెలిపారు.

పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కిషన్‌బాగ్, సిక్ఛావునీ ప్రాంతాలకు చెందిన మహ్మద్ ఖాన్ అలియాస్ చోర్‌ఖాజా ఆటో నడిపిస్తూ చోరీలకు పాల్పడుతూ పలు కేసుల్లో నిందితునిగా ఉన్నాడు. మహ్మద్ ముబీన్ (28) ఇతనిపై రాజేంద్రనగర్ పోలీసులు పీడీయాక్ట్ ప్రయోగించి జైలుకు పంపారు. అయినా బయటకు వచ్చిన తరువాత తన ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాక పోగా ముఠాగా ఏర్పడి దోపిడీలకు పాల్పడుతున్నా రు. ఈ నెల 1వ తేదిన పోలీస్‌స్టేషన్ పరిధిలోని కిషన్‌బాగ్ ప్రాంతంలో ఒంటరిగా వెళ్తు న్న వ్యక్తిని అడ్డగించిన నిందితులు కత్తిని చూపించి అతని వద్ద నుండి రూ4,500 నగదును తీసుకుని పారిపోయారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తుండగా గురువారం కిషన్‌బాగ్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా నిందితుల మరో స్నేహితుడైన పాతనేరస్తుడు అజీం ఖాన్‌తో కలిసి వ్యక్తిని బెదిరించి నగదు దోచుకెళ్లామని తెలిపారు. దీంతో నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర అనిల్ కుమార్ తెలిపారు.

హత్యచేసిన నిందితుల అరెస్ట్

చార్మినార్, జనవరి 11: పళ్ల వ్యాపారిని హత్య చేసిన కేసులో ఇద్దరు నిందితులను కాలపత్తర్ పోలీసులు అదపులోకి తీసుకున్నామని డీసీపీ సాయిచైతన్య తెలిపారు. గురువారం దక్షిణ మండల డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ షేక్‌అఫ్రోజ్ అలియాస్ రాబర్ట్ (45) పోలీస్‌స్టేషన్ పరిధిలోని జహనుమాలో నివసిస్తూ పళ్ల వ్యాపారం చేస్తున్నాడు. అఫ్రోజ్‌కు నిందితులైన షేక్ మహమూద్ అలియాస్ డాబ్లు, మహ్మద్‌లు స్నేహితులు. షేక్ మహమూద్ ఆటో నడిపిస్తుండగా, వాసీం టైల్స్ వర్క్ చేస్తున్నాడు. ఈ క్రమంలో మహమూద్ ఆర్థిక ఇబ్బందులతో అఫ్రోజ్ వద్ద రూ.30వేలు అప్పుగా తీసుకున్నాడు. తీసుకున్న నగదు ఇవ్వక పోవడంతో పలుమార్లు అఫ్రోజ్, మహమూద్‌ను నిలదీశాడు. డబ్బులు తిరిగి అడగడంతో మహమూద్, అఫ్రోజ్‌పై కక్ష పెంచుకున్నాడు. మహమూద్ తన స్నేహితుడై వాసీంను వెంటబెట్టుకుని అఫ్రోజ్ ఇంటికి వెళ్లాడు. అఫ్రోజ్‌ను మాట్లాడాల్సి ఉందంటూ పిలిచిన మహమూద్ వెంట తెచ్చుకున్న కత్తితో అఫ్రోజ్‌పై దాడి చేశాడు. దీంతో అఫ్రోజ్ అక్కడే కుప్పకూలిపోయాడు. నిందితులను గురువారం ఉదయం కాలపత్తర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు డీసీపీ తెలిపారు. నిందితుల వద్ద నుండి కత్తి, ఫోన్, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీసీపీ తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE VI SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD
O.S.No. 6132 OF 2023

BETWEEN:
Prasad Lila Bommakanty & Others
...Plaintiffs
AND
The Commissioner GHMC, Abids & Others
...Defendants

To
All Concerned.

My client, Prasad Lila Bommakanty & Others has filed the above suit seeking a declaration of title in respect of the suit schedule property bearing Flat No. 205 in the premises bearing No. 1-9-312/A, 1-9-312/A/B/1, 1-9-312/A/B/2, 1-9-312/A/B/3, 1-9-312/A/2/1, known as Arunodaya Apartments, situated at Vidyanagar, Hyderabad-44, totally admeasuring 800 sq.feet inclusive of plinth and common area and undivided share of 25 sq.yards of land out of 635 sq.yards, against you.

If any person(s) have any objection, they are hereby directed to appear in the above O.S.No. 6132 of 2023, in person or through a duly authorized counsel, at 10:30 am on 23-02-2024, before the above court, failing which the matter will be decided in accordance with law.

"BY ORDER OF THE COURT"
K. SRIDEVI, Advocate
#11 & 12, Shobha Pavani Arcade, Vidyanagar, Hyderabad-500 044, **Ph: 9949185000.**
Counsel for the Plaintiff